
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
సోమవారం 29 -9-2025
పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

## జీవితంలో చాలా తప్పులు చేశానంటూ..

### యువకుడి సెల్ఫీ సూసైడ్



బంజారాహిల్స్, సెప్టెంబర్ 28: 'జీవితంలో చాలా తప్పులు చేశాను.. ఇలాంటి తప్పులు మళ్లీ చేయకుండా ఉండాలంటే ఆత్మహత్య ఒక్కటే మార్గం..' అంటూ సెల్ఫీ వీడియో తీసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే..
రాజస్థాన్‌కు చెందిన ఓ యువతి సీరియళ్లలో నటిస్తూ జూబ్లీహిల్స్‌లోని ప్రశాంత్‌నగర్‌లో బంధువుల ఫ్లాట్‌లో ఉంటోంది. ఆమెకు ఫిబ్రవరిలో సవాయ్ సింగ్(30) అనే యువకుడితో ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. వారి పరిచయం ప్రేమగా మారడంతో జూలైలో ఎంగేజ్‌మెంట్ చేసుకున్నారు. ఈనెల 26న ఫ్లాట్‌లో ఉండే భార్యాభర్తలు ఫంక్షన్ కోసం పంజాబ్‌కు వెళ్లగా మరుసటిరోజు ఉదయాన్నే సవాయ్ సింగ్ యువతి ఫ్లాట్‌కు వచ్చాడు. ఇద్దరూ కలిసి కాఫీ తాగారు. ఉదయం 11గంటల సమయంలో యువతి ఆఫీస్‌కు వెళ్లగా తాను కూడా ఆఫీసుకు వెళ్తున్నానంటూ సవాయ్ సింగ్ బయటకు వెళ్లిపోయాడు.



## కొత్త ఠాణాలు ఎప్పుడో..?!

- ఏళ్ల తరబడి కాగితాల్లోనే మూలుగుతున్న ప్రతిపాదనలు
- ఉమ్మడి జిల్లాలో గతంలోనే 3 పోలీసస్టేషన్లు, 6 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు ప్రతిపాదనలు
- నడికూడ, మేడారం, అలుబాకలో ఏర్పాటు చేయాలని నిర్ణయం
- కేయూ, జనగామ, నర్సంపేట, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లిలో ట్రాఫిక్ పోలీసస్టేషన్‌లకు ప్రతిపాదనలు
- పోలీసకమిషనరేట్ పరిధిలో రెండు పోలీసస్టేషన్లు అవసరంగా గుర్తింపు
- అప్‌గ్రేడేషన్‌కు నోచుకోని పోలీసస్టేషన్లు.. సిబ్బంది కొరతతో అవస్థలు..

2లో

## ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కోసం

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు
- తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి అంకితం
- తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా గ్రూప్ వన్ పరీక్షలను భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

5లో



2లో

## రహదారులు అస్తవ్యస్తం

- మరమ్మతులకు నోచుకోని రోడ్లు
- అధ్వానంగా మున్సిపాలిటీల తీరు
- నిధులు కేటాయించని ప్రభుత్వం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రోడ్ల నిర్వహణను మున్సిపల్ అధికారులు గాలికి వదిలేశారు. మరమ్మతులు చేపట్టడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ దెబ్బతిన్న పట్టించుకునే వారే లేకుండా పోయారు. మేడ్చల్-మల్కాజిగిరి



# కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష

**మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 28: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తచాటి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో పదేండ్ల పాలన తెలంగాణకు శ్రీరామ రక్షగా నిలిచిందన్నారు. ఆదివారం శంషాబాద్ పట్టణంలోని హుడాకాలనీలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అధ్యక్షత ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తాచాటాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో గ్యారెంటీ కార్డుల పేరుతో అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్,రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి కార్తిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో అంగరగవైభవంగా ఎనిమిదవ రోజు బతుకమ్మ వేడుకలు:

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ఎనిమిదవ రోజు బతుకమ్మ వేడుకలు అంగరగవైభవంగా, సందడి-సంబరాల నడుమ ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను అఖిల భారత విశ్వకర్మ మహాసభ సమగ్రంగా నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూల వన్నెలతో కళకళలాడే బతుకమ్మల చుట్టూ మహిళలు ఆనందంగా ఆడిపాడి వేడుకలకు మరింత శోభ తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సాంప్రదాయ బతుకమ్మ పాటల సవ్వడులు, జానపద గీతాలు, నృత్య ప్రదర్శనలు రవీంద్రభారతిని పండుగ వాతావరణంతో నింపేశాయి. ముఖ్య అతిథిగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహా రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలు, ఆచారాలు, ఆత్మీయతకు ప్రతిబింబమని అన్నారు. మహిళల సమిష్టి ఉత్సాహంతో జరిగే ఈ పండుగ ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతను చాటుతుందని పేర్కొన్నారు. వేడుకల్లో క్లిక్ సంస్థ ప్రతినిధులు, అలాగే కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాల మహిళలు కూడా పాల్గొని బతుకమ్మ ఆడటం విశేషం. ఇతర రాష్ట్రాల మహిళల భాగస్వామ్యం వేదికను అంతర్జాతీయ సాంస్కృతిక సమైక్యతకు ప్రతీకగా నిలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి వేణుగోపాలచారి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. అఖిల భారత విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు మాట్లాడుతూ, బతుకమ్మ వేడుకలు సరిహద్దులు దాటి తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేస్తున్నాయని తెలిపారు. కళాకారులు, సాహితీవేత్తలు, సాంస్కృతిక సంఘాల ప్రతినిధులు, విశ్వకర్మ మహాసభ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో రవీంద్రభారతి ప్రాంగణం పూల వన్నెలతో, సాంప్రదాయ నినాదాలతో సందడిగా మారింది.

# కొత్త ఠాణాలు ఎప్పుడో..?!

వరంగల్, (క్రైమ్ మిర్రర్): కొత్త ఠాణాలు, ట్రాఫిక్ పోలీసస్టేషన్ల ఏర్పాటు కాగితాలకే పరిమితమవుతోంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల్లో కొత్తగా ఠాణాల ప్రతిపాదనలు మూలుగుతున్నాయి. కొత్త జిల్లాలు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కొత్త పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసినా ఫలితం లేకుండా పోతోంది. వీటితో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొత్తగా మరో రెండు పోలీసస్టేషన్‌ల కోసం చేసిన ప్రతిపాదనల ఫైలు కదలటం లేదు. దీనికి తోడు ఏళ్ల తరబడి పోలీసస్టేషన్లు అప్‌గ్రేడేషన్‌కు నోచుకోవటం లేదు. దీంతో చాలా పోలీసస్టేషన్లలో అరకొర సిబ్బందితో స్టేషన్లను నెట్టుకురావాల్సి వస్తోందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### కాగితాల్లోనే కొత్త ఠాణాలు

కొత్త ఠాణాల ప్రతిపాదనలు అటకెక్కుతున్నాయి. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో 45 పోలీసస్టేషన్లు ఉండగా, భూపాలపల్లిలో 13 పీఎస్‌లు, ములుగు జిల్లాలో 10, మహబూబాబాద్ జిల్లాలో 18 పోలీసస్టేషన్‌లు ఉన్నాయి. మొత్తం గా ఉమ్మడి వరంగల్ జిల్లాలో 86 పోలీసస్టేషన్లు ఉండగా, పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీలతో కొత్తగా మరిన్ని పోలీసస్టేషన్లు అవసరంగా గుర్తించారు. 2018లోనే ములుగు జిల్లా మేడారంలో పోలీసస్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించారు. మేడారంలో నిత్యం పూజలు జరుగుతుండటంతో పాటు వేలాది మంది భక్తులు రోజు వస్తుండటంతో ఇక్కడ ప్రత్యేక పోలీసస్టేషన్ అవసరంగా గుర్తించి ప్రతిపాదనలు పంపించారు. పోలీసస్టేషన్ నిర్మాణం కూడా పూర్తి చేశారు. కానీ, ఇప్పటి వరకు సిబ్బంది కేటాయింపులు చేసి, స్టేషన్ ప్రారంభించలేదు. దీంతో ప్రస్తుతం రిజర్వుడు పోలీసులకు షెల్టర్‌గా మారింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం అలుబాకలో కూడా పోలీసస్టేషన్ కోసం 2018లోనే ప్రతిపాదనలు చేశారు. చత్తీసగడ్‌కు సరిహద్దులో ఉండటంతో మావోయిస్టుల ఉనికితోపాటు గంజాయి లాంటి అక్రమ దందాను అరికట్టేందుకు అలుబాక స్టేషన్ అవసరంగా గుర్తించి చేసిన ప్రతిపాదనలు ఏడేళ్లుగా కాగితాల్లోనే మూలుగుతున్నాయి. అలాగే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నడికూడ గ్రామాన్ని 2018 ఆగస్టు 27న నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. అయితే కొత్త మండలానికి పోలీసస్టేషన్‌ను ఇవ్వలేదు. ఏడేళ్లుగా పరకాల పోలీసస్టేషన్ పరిధిలోనే కొనసాగుతోంది. దీంతో శాంతిభద్రతల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తోంది. తాజాగా వరంగల్ నగరంలో కొత్తగా రెండు పోలీసస్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపించారు. సుబేదారి, మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధి ఎక్కువగా ఉండటంతో పునర్విభజన చేసి మరో రెండు కొత్త పోలీసస్టేషన్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు. ఇవీ కూడా అమలుకు నోచుకోలేదు. దీంతో నగరంలో శాంతిభద్రతల బాధ్యతలు ఖాకీలకు భారంగా మారుతున్నాయి. దొంగతనాలు, గంజాయి స్మగ్లింగ్, అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కొత్తగా జిల్లాలు ఏర్పడటం.. నగరం భారీగా విస్తరిస్తుండటంతో పాటు జనాభా సైతం భారీగా పెరుగుతోంది. దీంతో రహదారులు జామ్ అవుతున్నాయి. వరంగల్ నగరంలో కాజీపేట, హనుమకొండ, వరంగల్‌లోనే ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటితో పాటు కాకతీయ యూనివర్సిటీ పరిధిలో మరో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేశారు.

# రహదారులు అస్తవ్యస్తం

జిల్లాలోని 16 మున్సిపాలిటీల్లో ఇదే తీరు కొనసాగుతుంది. జిల్లాలో పీర్జాదిగూడ, బోడుప్పల్, నిజాంపేట్, జవహర్‌నగర్ కార్పొరేషన్లు కాగా మేడ్చల్, తూంకుంట, గుండ్లపోచంపల్లి, ఎల్లంపేట్, మూడుచింతలపల్లి, అలియాబాద్, ఘట్‌కేసర్, పోచారం, దమ్మాయిగూడ, నాగారం, కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. భారీ వర్షాలతో రోడ్లన్నీ దెబ్బతిని గుంతల మయంగా మారాయి. మరమ్మతులు చేపట్టాలని విన్నవించిన మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారులకైనా మరమ్మతులు చేసి ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు. మున్సిపల్ అధికారులకు ప్రణాళిక లేకుండా పోయింది. ప్రధాన రహదారుల, అంతర్గత రోడ్లకు మరమ్మతులు చేపట్టాల్సిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. వరదనీటిని కాలనీవాసులే తొలగించుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు. రోడ్లకు మరమ్మతులు చేయడంలో నిధుల లేమీ కారణాన్ని అధికారులు చెబుతున్నట్లు తెలుస్తోంది. రోడ్లకు మరమ్మతులు చేయాలని స్థానికులు అధికారులను కోరితే నిధులు లేవంటూ సమాధానం ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తైన ఇప్పటి వరకు మున్సిపాలిటీలకు నిధులు కేటాయించ లేదు. ప్రధానంగా ఆస్తిపన్ను, ట్రేడ్ లైసెన్స్‌ల ద్వారా వచ్చిన ఆదాయంతోనే మున్సిపాలిటీల నిర్వహణ కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నాటి నుంచి మున్సిపాలిటీల నిర్వహణ మరింత అధ్వానంగా మారింది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లోపంతో మున్సిపల్ అధికారులు



ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సమస్యలు వస్తే పక్కన బెట్టి అధికారులకు డబ్బులు వచ్చే పనులను మాత్రమే చేస్తున్నారు. దీనికి తోడు అధికారులకు జవాబుదారి తనం లేకపోవడంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడం పూర్తిగా మానేశారు. ఉన్నతాధికారులకు మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడంతో మున్సిపాలిటీల తీరు అస్తవ్యస్తంగా మారింది.

# ఘనంగా మహా చండీహోమం.. అన్నదానం

- పాల్గొన్న పలువురు దంపతులు
- అన్నదాన ప్రభువుకు ఘన సన్మానం



**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ రైల్వే స్టేషన్ లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన అమ్మవారు మహా చండీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చింది. వేద పండితులు ఆధ్వర్యంలో చండీ హోమం ఘనంగా జరిగింది. గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ, సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. పవిత్ర హోమగుండంలో పలువురు దంపతుల చేత సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూల లావణ్య, వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూల అనసూజ, సతయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొని అన్నప్రాదాన్ని స్వీకరించారు. అనంతరం అన్నదాన ప్రభువు పూల వెంకటేష్ కుటుంబం సభ్యులను బస్తి పెద్దలు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, కుమార్ యాదవ్, రాజు, కరుణాకర్ గౌడ్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు. అమ్మవారి ఆశీస్సులు అన్నదాత పై ఉండాలని గత రెండు సంవత్సరాలుగా అన్నదానం చేస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గమాత మండపం వద్ద మహా అన్నప్రసాదం

- చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు: బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



**చౌటుప్పల్, సెప్టెంబర్ 28, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం, తాళ్లసింగారం గ్రామంలోని దుర్గమ్మగడ్డ వద్ద ప్రతిష్టాపన చేసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని విప్లవ్ కుమార్ చేతుల మీదగా ప్రారంభించి, భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దుర్గమ్మ సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆహ్వానించిన ఉత్సవ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు విప్లవ్ కుమార్ ను పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సై అజయ్ భార్గవ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, సుక్క లింగస్వామి, బాతరాజు మారయ్య, బొంగు ప్రవీణ్, బాతరాజు నగేష్, బొంగు రాజు, బొంగు నగేష్, బత్తుల రాజు, గోపగోని వెంకటేష్ గౌడ్, నల్ల అంజయ్య, సుర్వి నరేష్, నల్ల గణేష్, మట్టపల్లి యాదగిరి, తోటకూరి నరేష్, శ్యాం ప్రసాద్, సుర్వి మహేష్, సుర్వి వెంకటేష్ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, తోటకూరి మల్లేష్ యాదవ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి అనుగ్రహం అందరి పై ఉండాలి

- చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్





**చౌటుప్పల్, సెప్టెంబర్ 28, (క్రైమ్ మిర్రర్):** అమ్మవారి అనుగ్రహం ఎల్లవేళలా అందరిపై ఉండాలని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి కమాన్ దగ్గర భగత్ సింగ్ నగర్ కాలనీ లో గత 4 సంవత్సరాలుగా దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవపేతంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వారి చేతుల మీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగళ్ల విజయ సతీష్ గౌడ్, భావండ్లపల్లి ఆనంద్, సతీష్, లింగస్వామి, శివశంకర్, రాజశేఖర్, నరేందర్, అంకిత్, మచ్చేందర్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలని...

- రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి వినతి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** గిరిజన ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించి వారిని పర్మినెంట్ చేయాలని కోరుతూ కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజా నర్సింహా కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ తాలూకా ఇంచార్జి పులిజాల పరశురాములు మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లకు 212 జీ.ఓ ను సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న వారందరినీ పర్మినెంట్ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వారికి వేతనంతో కూడిన వారాంతపు సెలవులు కూడా మంజూరు చేయాలని అన్నారు. పూర్తి కాలం పనిచేస్తున్న వర్కర్లకు పూర్తిగా వేతనాలు చెల్లించాలని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారికి ఐదు లక్షల తగ్గకుండా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మబ్బు సాయన్న, నేరటి మల్లేష్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్స్ అలివేల, బుజ్జి, యాదమ్మ, బాలకిష్టమ్మ, నర్సమ్మ, పద్మ, జానకమ్మ, నీల, రుకున్నమ్మ, రవి. ఖాజాబీ, తదితరులు పాల్గొన్నారు.

# మహా చండీ దేవిగా దుర్గమ్మ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల కనకదుర్గ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడవ రోజు అమ్మవారు శ్రీ మహా చండీ దేవిగా పసుపు రంగు వస్త్రంలో దర్శనమిచ్చారు. పులిహోరను నైవేద్యంగా సమర్పించారు. మహిళ భక్తులు కుంకుమార్చనలు చేశారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ముఖ్య అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్, సహ అర్చకులు దుర్గేష్ శర్మ, గోవింద్ శర్మ, శుభం, సూరజ్ పాల్గొన్నారు. నేడు సరస్వతి పూజ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల కనకదుర్గ ఆలయంలో సోమవారం బాల బాలికలచే సరస్వతి పూజ జరుగుతుందని ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఆలయ ఆవరణలో సాయంత్రం సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## శ్రీ మహాచండీ దేవి అలంకరణలో

పూజలందుకున్న దుర్గాదేవి



సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 28(క్రైమ్ మిర్రర్): యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు శ్రీ మహాచండీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శంకరానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల వలన ప్రజలలో భక్తి భావం పెంపొందుతుంది: మధుసూదన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:దేవి నవరాత్రి ఉత్సవాల వలన ప్రజలలో భక్తి భావం పెంపొందుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని మధురానగర్ పార్కులో మధుర నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజ్గిరి ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షుడు బద్దుల మురళి కృష్ణ యాదవ్, అనంత్ యాదవ్,పవన్ కుమార్, కార్తీక్,అశోక్,రాజేష్ చారి లు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మధు రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరు తమ తమ రంగంలో రాణించాలని కోరుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సీఎం రేవంత్‌కి శాలువాతో సన్మానం




తుర్కయంజాల్, సెప్టెంబర్ 28: రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో జరిగిన ఫ్యూచర్ సిటీ అథారిటీ భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని టీజీ కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య కలిశారు. సీఎం రేవంత్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో తెలంగాణ ప్రతిష్ట మరింత పెరగబోతోందని అన్నారు. అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉందని అన్నారు. యాచారం, మహేశ్వరం, కందుకూరు, మాడ్గుల, కడ్తాల్ మండలాల్లో భూముల విలువ పెరిగే ఛాన్స్ ఉందని అన్నారు. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక, సీఎం రేవంత్ ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు అట్టడుగువర్గాలకు చేరుతున్నాయని సత్తయ్య అన్నారు.

# నేటి సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ఎంతో అవసరం

మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు




నాగోల్, సెప్టెంబర్ 28(క్రైమ్ మిర్రర్): మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో చేనేత ముద్దుబిడ్డ, స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి దశ, మలిదశ ఉద్యమ కారులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలు మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. దుడుకు గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ మాట్లాడుతూ చేనేత పద్మశాలి కులలే కాక బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఆదర్శ మంతమైన జీవితాన్ని కొనసాగించడమే కాక ఆనాడు నిజాం వ్యతిరేక ఉద్యమాలలో చురుకుగా పాల్గొని నిజాం గుండెల్లో భయాన్ని సృష్టించిన వీర యోధుడుని, 96 సంవత్సరాల వయసులో ఉన్న తీవ్ర చలిని లెక్కచేయకుండా ఢిల్లీలో దీక్ష చేయడం జరిగిందని అటువంటి ఆదర్శ ఉద్యమకారున్ని స్ఫూర్తిగా ఉంచుకోవడం నేటి తరాల బాధ్యత కాబట్టి నేటి సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తి ఎంతో అవసరం ఆ మార్గంలో ప్రయాణించాలని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రయత్నం చేస్తుందని అలాగే బీసీ కులలో చైతన్యం, బీసీ భావజాల వ్యాప్తి జరగాలి అని దీనికి బీసీ కులలో ఉన్న మేధావులు, విద్యావేత్తలు ఉద్యోగులు ముందుకు రావాలి అని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా ఓయూ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీరామదాసు రామచంద్రం, మాస్ గౌరవాధ్యక్షులు, గడ్డం నరసింహ గౌడ్, దొంత ఆనందం, పూస నరసింహ, నేరెళ్ల దేవేందర్ జి, మాస్ సలహా మండలి సభ్యులు ప్రొఫెసర్ తడక యాదగిరి, హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ బురం శంకర్, తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గోషిక యాదగిరి, రాష్ట్ర సచివాలయ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తిరందాసు యాదగిరి, తెలంగాణ లెక్చరర్ ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి గౌడ్, లెక్చరర్ ఫోరం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అమృతం మార్కండేయ, ల ఎల్.పి.టి మార్కెట్ అధ్యక్షులు కోమటి సత్యనారాయణ, హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ ఫార్మా డి కంపెనీ యజమాని మిరియాల శేషయ్య, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్, ఆఫీసర్ అసిస్టెంట్ స్టేట్ ఎలక్షన్ ఆఫీసర్ కుర్రే సత్యనారాయణ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక, ఆర్టీసీ రాష్ట్ర బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న హరికిషన్, మాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, మల్లికార్జున గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పెద్దపూర బ్రహ్మయ్య, కొంపోజు నరహరి చారి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి శ్రీగాది కృష్ణయ్య , రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆవుల వెంకట యాదవ్, రాష్ట్ర కార్యదర్శి గునిగంటి చంద్రశేఖర్ గౌడ్, సిలువేరు శంకర్ ప్రజాపతి కోశాధికారి నాంపల్లి రవి ప్రజాపతి , రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ మహంకాళి సదాశివుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోద లింగస్వామి గౌడ్, సుంచు శ్రీనివాస్, పద్మశాలి కుల సంఘం నేతలు మేధావులు విద్యావేత్తలు బీసీ ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.

# శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తల్లోజు ఆచారి

క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గత ఆరు రోజులు గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అవుతున్నారు. నిత్యం భక్తుల రద్దీ దృశ్య ఆలయంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు దేవాలయం చైర్మన్ ఫౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి లు తెలిపారు. ఆదివారం 7వ రోజు శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి పార్టీ నాయకులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు పూర్ణ కుంభంతో ఆచారికి స్వాగతం పలికారు. అనంతరం ఆచారి మాట్లాడుతూ.. మన పెద్దలు సంపద, సనాతన ధర్మం, హిందూ సంస్కృతి సంప్రదాయాలను మనకు అందించారని, ఇప్పుడు సంపదను కాపాడుకుంటూ, సనాతన ధర్మాన్ని మన పిల్లలకు నేర్పాడం లేదని అన్నారు. దైవ భక్తి, దేవతల చరిత్ర గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఆచారి, కండె హరిప్రసాద్, స్థానిక బిజెపి పార్టీ నాయకులను దేవాలయం చైర్మన్, ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా మెమెంటో తో సన్మానం చేశారు. అనతరం పట్టణానికి చెందిన జె ఎస్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు శేఖర్ ఆధ్వర్యంలో చిన్నరులచే నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. డాన్స్ మాస్టర్ శేఖర్ ను చిన్నారులను మెమెంటో తో సన్మానం చేశారు. ఆనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ ఆధ్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీ లో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయల స్కాలర్ షిప్ పట్టణానికి చెందిన 5 మంది విద్యార్థులకు వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు, అధ్యక్షుడు బాదం రాఘవేందర్ లు అందజేశారు. ఈసందర్భంగా దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతో సహాయంగా ఉంటుందని తాను ఇలాంటి ప్రోత్సాహం కోసం 5 లక్షలు 50 మందికి కి సహాయం అందించడం జరిగిందన్నారు. ఆదే విధంగా సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారంతో దేవాలయానికి వచ్చిన మహిళలకు లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఇద్దరికీ రాచూరి రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గండె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారి లు పోల గిరిబాబు, సంబ తరుణ్ లు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు మహిలలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## యువతకు ఆదర్శం భగత్‌సింగ్




**తుర్కయంజాల్, సెప్టెంబర్ 28:** భగత్‌సింగ్ యువతకు ఆదర్శమని, దేశంలో మతోన్మాద శక్తులను ఓడించచమే ఆయనకు ఇచ్చే నివాళి అని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.శివకుమార్ గౌడ్ అన్నారు. భగత్‌సింగ్ 118వ జయంతి సందర్భంగా తుర్కయంజాల్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి ఏఐవైఎఫ్ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో భగత్‌సింగ్ నిర్వహించిన పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. 23ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించి, యువతకు స్ఫూర్తిగా నిలిచాడన్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను సమూలంగా నిర్మూలించడమే ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తుర్కయంజాల్ కార్యదర్శి అనంతుల కాటం రాజు గౌడ్, బీఎస్పీ నాయకులు కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు గండికోట శివ, సాయి భగత్, చరణ్, శివ, లక్కీ నాయక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్‌కి ఘనస్వాగతం

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 28:** బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన ఇబ్రాం శేఖర్‌కి తుర్కయంజాల్‌లో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఇబ్రహీంపట్నంలోని భారత్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభకు వెళ్తూ తుర్కయంజాల్‌లో ఇబ్రాం శేఖర్ కాసేపు ఆగారు. బీఎస్పీ మున్సిపల్ మాజీ అధ్యక్షుడు వద్దిగళ్ల బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బెహెన్ జీ కుమారి మాయావతి ఆశీస్సులతో తెలంగాణలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. బహుజనవాదులంతా ఏకమై, రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ స్టేట్ కో ఆర్డినేటర్ అంతర్‌సింగ్, స్టేట్ కో ఆర్డినేటర్ బాలయ్య, జిల్లా కార్యదర్శి గ్యార మల్లేశ్, నాయకులు లపంగి రాజు, రమణ, శ్యామ్, రంజిత్, కుమార్, జానీ, సురేష్, రవి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం నీళ్లు, నిధులు, నియామకాల కోసం

- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు
- తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతికి అంకితం
- తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా గ్రూప్ వన్ పరీక్షలను భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటం జరిగిందే నీళ్లు నిధులు నియామకాల కోసం. అలా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన రాష్ట్రంలో పది ఏండ్లు విచ్చలవిడి అధికారం అనుభవించి కేవలం తన కుటుంబం, తన వర్గం కోసం నీళ్ల దోపిడీ, నిధుల దోపిడీ, నియామకాల దోపిడీ చేసి ఇతరులకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా జీవితాలు ప్రాణాలతో ఆటలు ఆడి వందలాది మంది విద్యార్థులు నిరుద్యోగ యువత ప్రాణాలు తీసుకున్న పాపిష్టి కేసీఆర్ పాలన నుండి విముక్తి ఇప్పించి తెలంగాణ రాష్ట్ర ప్రజల స్వరాష్ట్ర కళలను సాకారం చేస్తూ తెలంగాణ చరిత్రలో తొలిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేసింది. దానికి ప్రత్యక్ష నిదర్శనం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ డివిజన్ కు చెందిన ప్రభాకర్ రెడ్డి నగర్లోని పూజారి లింగయ్య యాదవ్ పుత్రిక కుమారి శ్రావణి గ్రూప్ వన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి గ్రేడ్ 2 కమిషనర్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులు ప్రజలతో కలిసి ఆమె నివాసానికి వెళ్లి ఆమెకు



అభినందనలు తెలియజేస్తూ ఆమెను ప్రత్యేకంగా సత్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయంతో పాటు విద్యా, వైద్యం అలాగే ఉద్యోగ అవకాశాలు కలిపిస్తూ సామాజిక ఆర్థిక ఆరోగ్య భద్రతకు సముచిత స్థానం కలిపిస్తుందని కొనియాడారు. లక్ష్మయ్య, బాకీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంతో మహిమాన్వితమైన అమ్మవారిని భక్తితో సేవిస్తే కష్టాలు తొలిగిపోతాయి

- దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల





రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ సాయాన్ని స్మరించుకుంటూ రాజిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్:** మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామానికి చెందిన సజ్జల రాజిరెడ్డి ఆదివారం తన జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ సజ్జల శ్రీనివాసరెడ్డి నివాసంలో జరిగిన ఈ వేడుకలో రాజిరెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో శ్రీనివాసరెడ్డి ఆసుపత్రుల్లో వైద్యం చేయించి అండగా నిలిచిన విషయం గుర్తుచేసుకున్న రాజిరెడ్డి, ఆయన సహకారంతోనే నేను ఈరోజు నిలదొక్కుకోగలిగాను



అంటూ కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. తన పుట్టినరోజును శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరుపుకోవడం గర్వకారణమని రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి (భాయ్),మన్మద్ రెడ్డి,బిక్షపతిలకు కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## దసరా పండుగను పురస్కరించుకుని

- పారిశుద్ధ కార్మికులకు దుస్తుల పంపిణీ
- పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన పలువురు పారిశుద్ధ కార్మికులకు ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్, ఆలయ కమిటీ సంయుక్తంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి హాజరై దసరా పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పండగలను నిర్వహించాలంటూ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు, అదే విధంగా డివిజన్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, సలహాదారులు అనంత రాములు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, కోశాధికారి శంకర్ రెడ్డి, సభ్యులు తాటి కిరణ్, చంద్రయ్య, వెంకటేష్ చారి, మహేందర్ రెడ్డి, మల్లికార్జున్, లక్ష్మీ, శ్రీలత, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోగల దత్తాత్రేయ కాలనీలోని యాదగిరి శ్రవణ్ మిత్రబృందం ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాన్ని దేవి నవరాత్రుల భాగంగా అమ్మవారిని బోయ కిషన్ దుర్గేష్ తోపాటు జిల్లా గణేష్ నేత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. తదనంతరం వారి చేతుల అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరికీ శుభాలు, విజయాలు కలగాలని తెలంగాణ ప్రాంతంలో దేవి నవరాత్రులతో పాటు మహిళలు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు జరపటం అనవాహితి అని నేడు జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగకు వారందరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానిలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

- పిఎసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ
- ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్
- మహిళలందరూ బతుకమ్మ పండుగ వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** బతుకమ్మ పర్వదిన శుభసందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆడపడుచులకు బతుకమ్మ దసరా పండుగలు ఆనందంగా జరుపుకోవాలని శేరిలింగంపల్లి శాసనసభ్యులు, పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ చేతులమీదుగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి మహిళలందరికి ఆదివారం చీరను సారేగా అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ పేదింటి ఆడపడుచులు కూడా పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళలకు బతుకమ్మ చీరలను అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియచేసారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ అందరికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా జరుపుకునే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు డివిజన్ పరిధిలోని అంబిర్ చెరువు కట్టమీద, శివమ్మ కాలనీ రామాలయం వద్ద వారి సౌకర్యార్థం అవసరమగు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.



మైదానాన్ని గుంతలు లేకుండా చదునుచేసి, డస్టింగ్, లైటింగ్, మంచినీటి సౌకర్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంబిర్ చెరువు కట్ట పైన జెసీబీ తో చదును చేసి ఉత్సవాలకు వచ్చే వారికి ఇబ్బంది లేకుండా చూస్తున్నామని అన్నారు. ఉత్సవాలు జరిగే ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను పారిశుధ్య సిబ్బందితో శుభ్రం చేయించి బతుకమ్మ ఆడే మహిళల కోసం సిద్ధం చేస్తున్నామని తెలియచేసారు. మనందరం కలిసి ప్రతి సంవత్సరంలాగానే ఈసారికూడా బతుకమ్మ, దసరా పండుగ ఉత్సవాలను పెద్దఎత్తున నిర్వహించుకునేందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అల్లాపూర్ డివిజన్ నవదుర్గ యూత్ అసోసియేషన్ పన్నాల రాజశేఖర్ రెడ్డి, జనసేన నాయకుడు పవన్ నాయుడు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, గోపి, కమిటీ సభ్యులు శేషారావు, అంజి, చిన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

- ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో హనుమాన్ దేవాలయం లో జే ఎం వై ఏ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపానికి స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జే యం వై ఏ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని గౌతమ్ నగర్ కాలనీ పెద్దలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారు శక్తి స్వరూపులని, అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శశి, బాగయ్య, శంకరయ్య, ఎల్లయ్య గౌడ్, సుశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# శక్తికి రూపం దుర్గామాత స్వరూపం

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** దుర్గా దేవి నవ రాత్రుల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, డివిజన్ ఆల్విన్ కాలనీ వి.పి నగర్ లోని టీం బ్రదర్స్ యూత్ ఆధ్వర్యంలో, ధాతాత్రేయ కాలనీ లోని దేవి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో, దేవి నవరాత్రి ఉత్సవ్ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాలలో ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మండప నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన

**శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తల్లి లక్ష్మమ్మ కుటుంబ పెద్దగా ఉంటూ తమ పిల్లలను క్రమశిక్షణతో పెంచారని తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. చిట్యాల లో ఆదివారం నాడు జరిగిన చెరుపల్లి లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. లక్ష్మమ్మ కు ఐదుగురు కుమారులు, ఐదుగురు కోడళ్ళు , మనుమలు,మనుమరాళ్ళతో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన ఆమె చనిపోయి యేడాది ఐనా, కుటుంబ సభ్యుల మదిలో చెదరని ముద్ర లా ఉన్నారని కొనియాడారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ,సిపిఐ జాతీయ



నాయకులు పల్లా వెంకట్ రెడ్డి,యం యల్ సి నెలికంటి సత్యం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,పోతినేని సుదర్శన్, యం డి జహాంగీర్,మల్లు లక్ష్మి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ యం యల్ సి అలుగుబెల్లి నర్సిరెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారీ ఐలయ్య,కొండమడుగు నర్సింహా,ఆశయ్య ,కందాల ప్రమీల, మల్లు నాగార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణం నరసింహ కురుమకు మహానంది అవార్డు – జాతీయ పురస్కార సన్మాన పత్రం బహుకరణ

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** సామాజిక సేవా కార్యక్రమాలు బీసీ సంక్షేమ సంఘం ద్వారా ఉద్యమ నేత రంగంలో విశేషంగా కృషి చేస్తూ, దూసుకు పోతున్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, గనం నర్సింహ్మ కురుమ కి తెలుగు భాషా సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వారు గుర్తించి “మహానంది” అవార్డు, “జాతీయ పురస్కార సన్మాన పత్రం” ఆదివారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు బాబు మోహన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కురుమ గూడెం గ్రామానికి చెందిన ఘనం నరసింహ కురుమ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీలతో సంబంధం లేకుండా పార్టీలకు అతీతంగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ తరుణంలో బీసీ సంక్షేమ శాఖ సంఘం పెద్దలు గుర్తించి బీసీ సంక్షేమ రాష్ట్ర సంఘంలోకి ఆహ్వానించి కొన్ని బాధ్యతలుని అప్పజెప్పడం జరిగినది. అట్టి బాధ్యతలను బాధ్యతాయుతంగా చూసుకుంటూ,ఎంతో మందికి తన సాయశక్తులతో పేదవారికి సహాయం చేస్తూ, విద్యారంగంలో



వెనుకబడిన పేద విద్యార్థులకు గాని, మరి ఇతర సమస్యలతో ఉన్నవారికి గాని తన వంతు శక్తివంతన లేకుండా సహృదయంతో ఎన్నో సేవా కార్యక్రమాలు జరిపారు. ఇట్టి సేవా కార్యక్రమాలను చేస్తున్న గణం నరసింహ కురుమను గుర్తించి తెలుగు భాష సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ వారు గతంలో కూడా సన్మానం చేయడం జరిగింది. అప్పటినుండి ఇంకా తన సేవా కార్యక్రమాలను ఉధృతం చేయడం తెలుసుకొని ఈరోజు కూడా మంచి గౌరవాన్ని అందించారు ఆ ట్రస్ట్ వారు. ఈ సందర్భంగా గణం నరసింహ కురుమ మాట్లాడుతూ ఈ అవార్డు అందజేసిన తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ తెలంగాణ సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డ్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ కి కృతజ్ఞతతో హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ అవార్డుతో సేవా కార్యక్రమాలు చేయడంలో మాపై మరింత బాధ్యత పెరిగిందని ముందు ముందు అనేక కార్యక్రమాలు నా శక్తిమేర సేవా కార్యక్రమాలు, ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించడానికి ముందు ఉంటానని అన్నారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: రాజ్యలక్ష్మి

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి:** దేవి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో ని శ్రీ సాయి నగర్ లో స్థానిక మహిళాలు ఏర్పాటు చేసిన అమ్మ వారి విగ్రహాని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ శాంతులతో కలసి మెలసి వుండాలని అన్నారు. నవరాత్రి ఉత్సవాల వలన ప్రజలలో భక్తి భావం పెంపొందుతుందని తెలిపారు. అమ్మవారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఒక్కరు తమ తమ రంగంలో రాణించాలని కోరుకున్నారు. నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.



## నేడు చండూరుకు కర్నాటి విద్యాసాగర్ రాక



**చండూరు, క్రైమ్ మిరర్:** కేవీఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ కర్నాటి విద్యాసాగర్ సోమవారం చండూరుకు విచ్చేస్తున్నారు. చండూరు పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్ఠితమైన శ్రీరాజరాజేశ్వరి దేవి శరన్నవరాత్రోత్సవముల సందర్భంగా సోమవారం అన్న ప్రసాద వితరణ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి దాత కేవీఎస్ ఫౌండేషన్ ఛైర్మన్ కర్నాటి విద్యాసాగర్ విచ్చేస్తున్నారు. ఆలయానికి చేరుకొని ముందుగా ఆయన ప్రత్యేక పూజలు చేయనున్నారు. నవరాత్రుల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ ధీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నవరాత్రుల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా తగిన ఏర్పాట్లు చేశామని ఉభయ దేవాలయాల కమిటీ ఛైర్మన్ రావిరాల నగేష్, ట్రస్ట్ కమిటీ, మార్కండేయ యువజన సంఘం వారు తెలియజేశారు.



## దుర్గామాత అమ్మవారి ఆరాధనతో మనోధర్యం పెరుగుతుంది

**బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి**

**బాలానగర్, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** దుర్గామాత అమ్మవారిని ఆరాధించడంతో మనోధర్యం పెరుగుతుందని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బాలానగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద అమ్మవారి అలంకరణ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎలిజాల యాదగిరి, సింగజోగి రామేశ్వర్, సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు టింకు గౌడ్, దాస్ గౌడ్, అక్షయ గౌడ్, సాయికుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యువ చైతన్య యూత్ నూతన కార్యవర్గం

**నూతన అధ్యక్షులుగా ఉడుగు నరేందర్**



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ లోని యువ చైతన్య యూత్ నూతన కార్యవర్గాన్ని మార్కెట్ యార్డ్ నుండి నిర్వహించారు నూతన అధ్యక్షులుగా ఉడుగు నరేందర్, ఉపాధ్యక్షులు గా అక్కనపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శి సాయి మణిదీప్ కోశాధికారిగా జడల గణేష్ గౌరవ అధ్యక్షులుగా జడల ధర్మేష్ గౌరవ సలహాదారుడిగా ఆవుల ఆనంద్ కార్యదర్శిగా ఏళ్ల సిద్ధార్థ కార్య సహాయ కార్యదర్శిగా కీమసాత్విక్ జనగా కార్తీక్ సోషల్ మీడియా ఇన్చార్జిగా ఆవుల ఉదయ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీళ్ల శివప్రసాద్ ,పోకూరి జగన్, పాశం నవీన్ రెడ్డి,కిరణ్ ,శ్రీకాంత్ ,మల్లికార్జున్, ప్రశాంత్ ,నరసింహ చారి ,ఖలీల్ ఖదీర్ ,కౌశిక్, అబిందా తదితరులు పాల్గొన్నారు



## అక్టోబర్ 6 న చౌటుప్పల్ లో వికలాంగులు చేయూత పెన్షన్ దారుల మహాసభ.

ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ.

**చౌటుప్పల్, సెప్టెంబర్ 28(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చీమ గండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వృద్ధులు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ 6 వ తేదీన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో చౌటుప్పల్, పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం, రామన్నపేట,మండలాల పెన్షన్ దారుల మాహా సభ జరుగుతుంది అని ఈ సభకు నాలుగు మండలాల పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నుండి అన్ని రకాల చేయూత పెన్షన్ దారులు మహాసభకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు, గడ్డం ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్, వికలాంగులు,వృద్ధులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సుల్తాన్ పూర్ గ్రామస్తులతో మన్ కీ బాత్ ను వీక్షించిన శ్రీరాములు అందెల


**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సుల్తాన్ పూర్ గ్రామంలో కార్పొరేషన్ మన్ కీ బాత్ కన్వీనర్ ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి మన్ కీ బాత్ 126వ ఎపిసోడ్ ను రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు గ్రామస్తులు మరియు బీజేపీ నాయకులతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతి ఉద్దేశించి ప్రసంగించారు. గొప్ప విప్లవకారుడు భగత్ సింగ్, దిగ్గజ గాయని లతా మంగేష్కర్ జయంతి సందర్భంగా వారిని ఆయన స్మరించుకున్నారు. సెప్టెంబర్ 22 నుండి దేశవ్యాప్తంగా కొత్త జీఎస్టీ పన్ను శ్లాబులు అమల్లోకి వచ్చాయని పేద మధ్య తరగతి కుటుంబాలకు జీఎస్టీ తగ్గడం వల్ల వారి ఖర్చు కూడా తగ్గుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా దేశ ప్రజలందరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణా రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, గుండె నాగార్జున, ఎన్ను యాదిరెడ్డి, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కళ్లెం మురళీధర్ రెడ్డి, మంగపతి నాయక్, నరసింహ, హనుమంత్ రెడ్డి, వరికుప్పల మల్లేష్, వరికుప్పల రవి, లక్ష్మయ్య, కొంతం మధుసూదన్ రెడ్డి, వినోద్, బీజేవైఎం నాయకులు కిరణ్ రాజ్, పవన్ కుమార్ పటేల్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# వైభవోపేతంగా శివరామ ఆలయములో మహా చండీ హెూమం

పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడు మండల వ్యాప్తంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుకుంటున్నారు. మండల కేంద్రంలోని శ్రీ శివరామ ఆలయములో 7 వ రోజు మహచండి దేవి గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయములో మహా చండీ హెూమం నిర్వహించారు.. ప్రధాన అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్య బృందం వైభవోపేతంగా హెూమ యజ్ఞ నిర్వహించారు. గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు,ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న ధాత పాలకూరి నరసింహ గౌడ్ రమాదేవి దంపతులు పాల్గొని ఆలయములో మొదటగా శివునికి అభిషేకం నిర్వహించి, అనంతరం అమ్మవారి పూజలో పాల్గొని కుంకుమార్చన నిర్వహించి, మహా చండీ హెూమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.. అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. బొల్ల వెంకటేశం, పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్,అయితగోని నరసింహ,మొగుదాల నర్సింహ, చేర్పల్లి విష్ణు, పెరుమాళ్ల రాజీవ్ కుమార్,.అర్చకులు శ్రీరామోజు మహేష్ ,బొల్లోజు శ్రీకాంత్, తిరందాసు ప్రవీణ్ కుమార్,స్వాములు గణేష్,రాంబాబు, గోపి,శ్రీకాంత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని తాళ్ళ సింగారం జిల్లాపరిషత్ హైస్కూల్లో 2003-2004 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏళ్ల తరువాత ఒకరినొకరు పలుకరించుకుంటూ మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఫోటోలు దిగి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో లింగస్వామి,మల్లేష్,



హర్ష కిరణ్, సంధ్య, సైదులు, సైదా, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి ,సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ





**పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా వెన్నెముద్దల బతుకమ్మ వేడుక సంబరాలు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని కార్పొరేషన్ చైర్మన్ లు జెరిపాటి జైపాల్, మెట్టు సాయి కుమార్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండ జన్మభూమి కాలనీలో ఏర్పాటు చేసిన వెన్నెముద్దల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వెన్నెల ముద్ద బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు.